

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 12 జనవరి 2023 పేజీలు : 04

# చిరు వ్యాపారులకు జగమంత తోడు

- 6వ విడత జగనన్న తోడు
- జిల్లాలో 16,169 మందికి ఒక్కొక్కరికీ రూ.10వేలు చొప్పున రూ.16.16
- 25,366 మందికి రూ.66.13 లక్షల రుణ మాఫీ
- లబ్దిదారులకు చెక్కు అందజేసిన జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ



చెక్కును అందజేస్తున్న కలెక్టర్ తదితరులు



విసిలో పాల్గొన్న కలెక్టర్,జెసి, మేయర్, జడ్పి చైర్మన్ తదితరులు

**అనంతపురం, జనవరి 11 ప్రభాతవార్త బ్యూరో**

చిరు వ్యాపారులను సూక్ష్మ రుణాల బారిన పడకుండా కాపాడేందుకు ప్రవేశ పెట్టిన జగనన్న తోడు పథకం 6వ విడత ద్వారా జిల్లాలోని లబ్దిదారులకు రూ.16,80,54,146లను రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బటన్ నొక్కి విడుదల చేశారు. స్థానిక కలెక్టరేట్ విసి హాలులో అందుకు సంబంధించిన చెక్కును జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మలు లబ్దిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ.. చిరు వ్యాపారులకసం తోడు ద్వారారుణాలు మంజూరు చేసిన ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. తోడు పథకం అందని అర్హులకు జూన్ నెలలో మరోసారి దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పిస్తామన్నారు. చిరు వ్యాపారులు అధిక వడ్డీ రుణాల జోలికి వెళ్లవద్దని తోడు ద్వారా అందిన రుణాన్ని వ్యాపార అభివృద్ధి కోసం వినియోగించుకవోలాలన్నారు. అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి కాంక్షిస్తూ పథకాలు అమలు చేస్తున్న నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అని జడ్పి చైర్‌పర్సన్ బోయ గిరిజమ్మ అన్నారు.

**16,169 మందికి వడ్డీ లేని రుణం :**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు డిఆర్‌డిఎ, మెప్మా శాఖలు జిల్లా వ్యాప్తంగా లబ్దిదారుల వద్దకు వెళ్లి జగనన్న తోడు కార్యక్రమంపై అవగాహన కల్పించి 16,169 మంది చిరు వ్యాపారులు, సంప్రదాయ వృత్తిలో ఉన్న వారికి రూ.10వేలచొప్పున మొత్తం 16,16,90000లు రునం అందించడం జరిగింది. ఈ మొత్తాన్ని లబ్దిదారులు ఒక్క రూపాయి కూడా వడ్డీ చెల్లించాల్సిన అవసరం ఉండదన్నారు. అదే విధంగా గతంలో జగనన్న తోడు పథకం ద్వారా రుణాలు పొందిన 25,366 మంది లబ్దిదారులకు సంబంధించిన వడ్డీ రూ.6,61,348ల వడ్డీని ప్రభుత వ్ం చెల్లించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్, మేయర్ వసీం, డీఆర్‌డిఏ పిడి నరసింహారెడ్డి, మెప్మా పిడి విజయలక్ష్మి, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

**రోజువారీ వడ్డీలు కట్టే బాధ తప్పింది : జి.నూరినిస్సా (గణేష్ నగర్, అనంతపురం)**

మాలాంటి చిరు వ్యాపారులు ఐదు, 10 రూపాయల వడ్డికి రుణాలు తెచ్చుకుని, వడ్డీలు ముందుగానే చెల్లించి కూడా రోజువారీ వడ్డీ చెల్లించాల్సి వచ్చేది. ఎలాంటి తనఖా లేకుండా బ్యాంకుల ద్వారా రుణాలు ఇప్పించి మా వడ్డీ సొమ్ములు కూడా ప్రభుత్వమే చెల్లిస్తుండటంతో వడ్డీ భారం నుంచి ఉపశమనం పొందుతున్నారు.

**మా గురించి ఆలోచించే ప్రభుత్వం : శారద ( విద్యారణ్య నగర్, అనంతపురం)**

గతంలో ఎన్నడూ లేని విధంగా ప్రభుత్వ ప్రజా సంక్షేమాన్ని చిరు వ్యాపారుల కష్టాన్ని అనుసంధానం చేసింది. కరోనా సమయంలోమెప్మా, డీఆర్‌డీఏల ద్వారా మాస్కుల తయారీ మాకే తప్పగించింది. బుధవారం 6వ విడత తోడు అందించింది. కష్ట కాలంలోనూ మా గురించి ఆలోచిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

# డబ్బు మదంతో రాయలసీమ పేదరికం, వెనుకబాటు తనాన్ని హేళన చేస్తూ పచ్చ మీడియా

- ఆంధ్రజ్యోతి యాజమాన్యంపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తాం
- నేరంచేయడం నేరం కాదనే ఆలోచనను పరిటాల రవి నుంచి పుణికి పట్టించుకున్నారు
- చెన్నేకొత్తపల్లి పాదయాత్ర ప్రజల ఆధరణ లేకపోవడంతో ఆటోను వారే తగలపెట్టి ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం చేశారు
- టిడిపి తీరుపై మండిపడ్డ రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి



మాట్లాడుతున్న రాప్తాడు నియోజకవర్గ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి

**చెన్నేకొత్తపల్లి, జనవరి 11 ప్రభాతవార్త**

డబ్బు మదంతో రాయలసీమ పేదరికంను, వెనుకబాటు తనాన్ని హేళన చేస్తూ 40 ఏళ్ల కిందట రామారావు పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలు వరి అన్నం తినగాలిగారు. ఈ ప్రాంతాల ప్రజలకు వరి అన్నం తినగలిగే భాగ్యాన్ని తెలుగు దేశంపార్టీ కల్పించింది. లేకపోతే వరి అన్నం తినలేని దౌర్భాగ్యం అని అర్థం వచ్చేలా ఆంధ్రజ్యోతి పత్రికలో కథనం రావడం దౌర్భాగ్యమని రాప్తాడు ఎమ్మెలే య్ తోపుదుర్తిప్రకాష్‌రెడ్డి మండి పడ్డారు. బుధవారం మండల కేంద్రమైన చెన్నేకొత్తపల్లి ఎంపిడిఓ కార్యాలయంలోని, సమావేశ భవనంలో రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పాత్రి కేయులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రజలకు ఆత్మగౌరవం ఉండదని, ఎవరికి వరి పండించుకునే యోగ్యత లేదనేలా ఆ పత్రికలో ప్రముఖంగా రాయడం బాధాకరం అని అన్నారు. అగ్రకుల దురహంకారాన్ని, పెత్తందారి విధానాన్ని బహిరంగంగా ప్రచురణ ద్వారా ప్రదర్శించుకునే స్థాయికి వారు దిగజారారన్నారు. రామారావుకు, చంద్రబాబుకు రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంత ప్రజలు ఓట్లు వేయలేదా..? వారి ఓట్లతో అధికారంలోకి వచ్చిన మీరు ఇలా మాట్లాడుతుండడం చూస్తుంటే ఏరు దాటేదాక ఓడమల్లప్ప.. ఏరు దాటినాక బోడి మల్లప్ప అన్న విధంగా ఉందన్నారు. అధికారంలో ఉన్నన్ని రోజులు లక్షల కోట్లు దోపిడి చచేసి ఆ డబ్బు మదంతో రాయలసీమ పేదరికం, వెనుకబాటు తనాన్ని హేళన చేస్తూ పచ్చ మీడియా రాతలు రాస్తోంది. ఆంధ్రజ్యోతి కథనంపై తీవ్రంగా మండి పడ్డారు. మా మనోభావాలు దెబ్బతిన్నాయి కాబట్టి ఆంధ్ర జ్యోతి సంపాదకీయుడు, యాజమాన్యంపై పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేస్తున్నామన్నారు.

**పాదయాత్ర ప్రజాధరణ లేక పాదయాత్ర విఫలం కావడంతో ప్రజల దృష్టిని మళ్లించే ప్రయత్నం..**

ఇటీవల ముష్టికోవెల నుంచి చెన్నేకొత్తపల్లి వరకు పరిటాల సునిత చేపట్టిన పాదయాత్ర విఫలం కావడంతో వారి వైఫల్యంపైన ప్రజల్లో చర్చ జరగకుండా ప్రజల దృష్టిని మళ్లించేందుకు టీడీపీ కార్యకర్త ఆటోను ఆయన తగలబెట్టుకుని వైఎస్ఆర్‌సిపి శ్రేణులపై బురదజల్లేప్రయత్నంచేశారన్నారు.

**25 ఏళ్ల తర్వాత ఈప్రాంతంలో శాంతి భద్రలు చూస్తున్నాం..**

25 ఏళ్ల తర్వాత రాప్తాడునియోజకవర్గంలో శాంతిభద్రలు చూస్తున్నామని చెన్నేకొత్తపల్లిలో పోలీస్‌స్టేషన్‌కుచెవులు బిగించినట్లుగా, ఇయర్ ఫోన్లు అమర్చినట్లుగాకానిస్టేబుళ్లను ఇన్‌ఫార్మర్లుగా నియమించుకున్నట్లు పచ్చమీడియా తప్పుడు కథనాలు రాయడాన్ని తీవ్రంగా ఖండించారు. మీరు చెవులారా విన్నైనా రాయాలి. లేదంటే రికార్డులుంటేనైనారాయాలి, ఎలాంటి ఆధారం లేకుండా అక్కడ ఏదో జరిగిందని దుష్ప్రచారం చేయడం పత్రికా విలువలకు విరుద్ధమన్నారు.

**బెల్దారిలు వెయ్యి, హెల్పర్లకు రూ.500**

రాప్తాడు నియోజకవర్గంలో దాదాపు 20వేల ఇళ్లను నిర్మించే పరిస్థితి ఉంది కాబట్టి, పనికి వచ్చే బేల్దారులకు రోజుకు వెయ్యి, హెల్పర్లకు రూ.500 ఇస్తాం. ఏ రోజు కూలీ ఆరోజు ఇచ్చేస్తాం. మీరందరూ మీ సంఘాల ద్వారా ఎంపిడిఓలను కలవాలని, ఈ సందర్భంగా సూచించారు. ఈ కార్యక్రమంలోజడ్పిటిసి మైలారపు గోవిందరెడ్డి, ఎంపిడిఓ మజ్జిగ అంజలి, కన్వీనర్ నర్సిరెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు, ప్యాదిండి నరసింహారెడ్డి, సత్యనారాయణరెడ్డి, న్యామద్దెల, రామకృష్ణారెడ్డి, మండల నరసింహులు, హరినాథ్‌రెడ్డి, నారాయణస్వామి, ఎస్టిడి శ్రీనివాసరెడ్డి, పవన్‌కుమార్‌రెడ్డి, బొగ్గు కిష్ట, సర్పంచులు ఎంపిటిసిలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పర్మిట్ ఒక చోట.. తిప్పేది మరో చోట...

- పేరుకే రెండు ట్రిప్పులు.. వేసేది 6 ట్రిప్పులు.. జోరుగా కలెక్షన్లు
- ఎఫ్‌సిలు ఉన్నాయో లేదో బస్సుల మార్పుతో రైట్ రైట్..
- ఇది ప్రైవేట్ బస్సుల తీరు - ఆర్టీసికి భారీ గండి.. నిద్రావస్తలో ఎంవిఐ అధికారులు.



**బొమ్మనహాల్, జనవరి 11 ప్రభాతవార్త**

ప్రైవేట్ బస్సుల దాటికి ఆర్టీసి బస్సుల ఆదాయంపై ప్రభావం చూపుతోంది అనడంలో ఏ మాత్రం సందేహం లేదని అభిప్రాయం ప్రయాణికుల నోట వినిపిస్తున్న మాట. ఏడాదికోసారి ప్రజా రవాణా చేసే ప్రైవేట్ బస్సులు మోటారు వెహికల్ ఇన్స్‌పెక్టర్ దృవీకరణ తప్పనిసరి కాగా ఈ నిబంధనలు కూడా నీరుగార్చుతూ పైగా బస్సులు మార్పులు చేసి పరిమిట్ ఓ చోట ఉంటే మరో ప్రాంతానికి అదనపు సంఖ్యలో సింగిల్స్ తిప్పుతూ మూడు పూలు.. ఆరు కాయలుగా టికెట్ కలెక్షన్లు పైసా వసూల్లతో అక్రమార్జనకు పాల్పడుతున్న ప్రైవేట్ బస్సుల నిర్వాకం వైనాన్ని వార్త అందిస్తోంది.. ప్రత్యేక కథనం.

ప్రైవేట్ బస్సుల నిర్వహకులు బరి తెగిస్తున్నారు. ఇటు ప్రయాణికులను తీవ్ర ఇబ్బందుల్లో నెట్టుతూ అటు ఆర్టీసి బస్సులు ఆదాయాన్ని పెద్ద ఎత్తున గండి కొడుతూ ఇష్టారాజ్యంగా రోడ్డుపై కేవలం పర్మిట్ ముసుగుల్లో అక్రమార్జన ఆదాయమే పరమావదిగా భావిస్తున్న ప్రైవేట్ బస్సుల తీరు పలు విమర్శలకు తావిస్తోంది. ప్రైవేట్ బస్సుల ప్రయాణం ఏ మాత్రం సురక్షితం కాదు. ఆర్టిసి ప్రయాణం శ్రీరామరక్ష. గమ్యానికి సురక్షితంగా చేరండి అని ఆర్టిసి నీటి వ్యాఖ్యాలు ఆ సంస్థ బస్సులపై రాతలుగా, అధికారుల మాటలు నీటిమూటలే అనేందుకు ప్రైవేట్ బస్సులు విచ్చల విడిగా రోడ్డు రవాణా మార్గంలో వెళ్తున్న తీరే ఇందుకు అద్దం పడుతోంది. ఆర్టిసి అధికారుల అలసత్వం, ఎంవిఐ అధికారుల నిర్లక్ష్యంతో ప్రైవేట్ బస్సుల నిర్వహకం పెచ్చు మీరుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. దీంతో ప్రయాణికులు ప్రైవేట్ బస్సుల్లో ప్రయాణించి ప్రాణాలు కోల్పోయి క్షతగాత్రులుగా మారిన సంఘటనలు కోకొల్లలు. ప్రైవేట్ బస్సుల నిర్వహకులు అధికారులకు మేత వేస్తే నిద్రావస్తను వహిస్తున్నారనే బహిరంగ విమర్శలు వెల్లువెత్తుతున్నాయి అనడం గమనార్హం. ప్రైవేట్ బస్సులు బళ్లారి నుంచి కణేకల్లు, వాయగుండ్లపల్లి, రాయదుర్గం మీదుగా బిటిపికి రెండు సింగల్స్ తిరగాలని, ఒక్కో ప్రైవేట్ బస్సుకు ప్రభుత్వం పర్మిషన్ ఇచ్చింది. అయితే ఇందుకు విరుద్ధంగా నిర్వహకులు కేవలం కణేకల్లు-బళ్లారి మాత్రమే 6 సింగిల్స్ తిప్పుతున్నారు. ఈ నిబంధనలకు పూర్తిగా బస్సు నిర్వహకులు తుంగలోకి తొక్కి బహిరంగంగానే ప్రైవేట్ బస్సులు రోడ్డుఎక్కుతుంటే పరిస్థితి ఏంటన్నది అడిగే నాథుడే కరువయ్యారు. ప్రైవేట్ నిర్వహకులు మమ్మల్ని ఆపేది ఎవడ్రా అంటూ.. కాలర్ ఎగిరేసూ ్తప్రయాణికులను అనుమతికి మించి బస్సుల్లో ఎక్కించి.. తొక్కించి.. టికెట్లు కొట్టి అక్రమార్జన పర్వం యదేచ్ఛగా సాగిస్తున్నారు. పేరుకే రెండు తిప్పేది ఆరు సింగల్స్ జోరుగా కలెక్షన్లు, ఎఫ్‌సిలు కూడా ఉంటాయో లేదో.. జన ఆకర్షణమైన బస్సుల మార్పుతో రైట్‌రైట్ అంటూ రుయ్.. న వెళ్తున్న దాష్టిక తీరుకు అడ్డుకట్టే పడేదెన్నడు అన్న ప్రశ్న ప్రయాణికుల్లో, జనాల్లో వ్యక్తమవుతున్నాయి. పొట్టకూటి కోసం పెట్టుకున్న ఆటోలపై స్పెషల్ డ్రైవ్ పేరుతో దాడులు చేసే ఆర్టిసి రక్షణ ప్రయాణం, ఆర్టిసిలోనే అనే ఆర్టిసి అధికారులకు ఇంతలా ప్రైవేట్ బస్సులు హల్‌ఛల్ చేస్తుంటే చోద్యం చూడటం తప్పా చేసేది మరోటి ఏముందిలే.. అని అభిప్రాయాలు ప్రజల్లో బాహాటంగా వినిపిస్తున్నారు. ప్రైవేట్ బస్సులపై ఆర్టిసి ఎంవిఐ అధికారుల ఉదాసీనతకు ప్రైవేట్ యాజమానులకు మేతతో లోబర్చుకున్నారనే ప్రయాణికుల్లో, ప్రజల్లో బలంగా అనుమానాలు పేరుకుపోతున్నాయి. ఇప్పటికైనా అధికారులు ప్రైవేట్ బస్సులపై కొరడా జులిపించి చర్యలు చేపట్టాలని ప్రజలు, ప్రయాణికులు కోరుతున్నారు. పైవిషయమై రాయదుర్గం ఎంవిఐ అధికారి వై.విశ్వనాథ్‌రెడ్డిని వివరణ కోరగా బస్సులను తనిఖీచేసి విచారిస్తామని దాటవేశారు

# గణతంత్ర వేడుకలు ఘనంగా నిర్వహిద్దాం

- జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి





మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి

**అనంతపురం కల్చరల్, జనవరి 11 ప్రభాతవార్త**

జిల్లాల విభజన తర్వాత తొలిసారిగా జరుపుకోనున్న గణతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహజంచుకుందామనిజిల్లా కలెక్టర్ అధికారులతో పేర్కొన్నారు. బుధవారం స్థానిక కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో గణతంత్ర దినోత్సవ వేడుకల నిర్వహణపై జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ.. కోవిడ్ ఆంక్షలు లేనందున గతరెండు మూడేళ్లతో పోలిస్తే ఎక్కువగా హాజరయ్యే సాధారణ ప్రజానీకాన్ని దృష్టిలో ఉంచుకుని ఏర్పాట్లు చేయాలన్నారు. సంక్రాంతి అనంతరం మరోసారి గణతంత్ర దినోత్సవ వేడుకలపై నిర్వహించే సమీక్ష సమావేశం నాటికి శాఖల వారీగా నిర్వహించే కార్యక్రమాలపై ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతిష్టాత్మక పథకాలను ప్రతిబింబిస్తూ శకటాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలోజాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ప్రశాంత్‌కుమార్, డిఆర్ఓ గాయత్రిదేవి, ఆన్సెట్ సీఈఓ కేశవనాయుడు, ఏఆర్ ఎఎస్పీ హనుమంతు, ఆర్డిఓ మధుసూధన్, జెడ్పి సీఈఓ భాస్కర్‌రెడ్డి, డిఆర్‌డిఎ పిడి నరసింహారెడ్డి, అన్ని శాఖల జిల్లా ఉన్నతాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవ రత్నాల పేరుతో నవ మోసాలు

- ప్రజలను మోసం చేయడమే వైసీపీ అజెండా
- ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో మాజీ మంత్రి పల్లె




ఇదేం ఖర్మ మన రాప్రానికి గోడ పత్రికలను విడుదల చేస్తున్న పల్లె

**నల్లమాడ జనవరి 11 ప్రభాతవార్త,**

రాష్ట్రంలో వైసీపీ ప్రభుత వ్ం ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేయకుండ సంక్షేమ కార్యక్రమాల పేరుతో నవరత్నాలు అని చెప్పి నవమోసాలు చేస్తూ ప్రజలను మోసం చేస్తోందని మాజీ మంత్రి పల్లెరఘునాథరెడ్డి పేర్కొన్నారు. బుధవారం మండలంలోని యర్రవంకపల్లి పంచాయితీలో చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొని ఇంటింటికి వెళ్లి వారి సమస్యలు అడిగి తెలుసుకుని ప్రజా సమస్యలతో కూడిన కరపత్రాలను పంచుతూ జగన్‌రెడ్డి పాలన బాగుందా... చంద్రబాబు నాయుడు పాలన బాగుందా.. అని

మిగతా 2లో...

# జగనన్న తోడు క్రింద 11,643 మందికి లబ్ధి



మెగాచెక్‌ను పంపిణీ చేస్తున్న దృశ్యం

**శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 11, ప్రభాతవార్త ప్రభాతవార్త**

జగనన్న తోడు పథకంలో భాగంగా 6వ విడత క్రింద శ్రీసత్యసాయి జిల్లా వ్యాప్తంగా 11,643 మంది లబ్ధిదారులకు 11,63,40,000ల రూపాయల లబ్ధి చేకూరినట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. బుధవారం పుట్టపర్తిలోని కలెక్టరేట్ నందు తాడేపల్లి క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి 6వ విడత క్రింద రూ.10 వేల చోప్పున ఆర్థిక సహాయం పంపిణీ మరియు గతంలో రుణాలు పొందిన వారి బ్యాంకు ఖాతాల్లో వడ్డీ జమ చేసే కార్యక్రమాన్ని ప్రత్యక్ష ప్రసారం ద్వారా కలెక్టర్‌తో పాటు జిల్లా వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, పుడా ఛైర్మన్ జి.లక్ష్మినరసమ్మ, డిఆర్‌డిఎ పిడి నరసయ్య,

మిగతా 2లో...

# సంభ్రమాశ్చర్యం సత్యసాయి క్రీడా సమ్మేళనం

- మైమరచి వీక్షించిన జనసందోహం





**పుట్టపర్తి, జనవరి 11, ప్రభాతవార్త**

శ్రీ సత్యసాయి వార్షిక క్రీడా సమ్మేళనం అద్భుతం.... ఔరా అనిపించే సాయి విద్యార్థుల ప్రదర్శనలు వీక్షించిన అశేష జనం మంత్రముగ్ధుల య్యారు. బుధవారం నాడు శ్రీసత్యసాయి డీమ్డ్ యూనివర్శిటీ ఆధ్వర్యంలో 41వ వార్షిక క్రీడా సమ్మేళనం ఘనంగా జరిగింది. పుట్టపర్తి క్యాంపస్, బృందావనం క్యాంపస్, ముద్దన హాళ్ళి క్యాంపస్, పుట్టపర్తి హయ్యర్ సెకండరీ, ప్రైమరీ పాఠశాలలు, శ్రీమతి ఈశ్వరమ్మ ఉన్నత పాఠశాలల విద్యార్థులు

మిగతా 2లో...

# హైకోర్టు జడ్జిని మర్యాదపూర్వకంగా కలసిన జిల్లా కలెక్టర్



**శ్రీసత్యసాయిజిల్లా (వైద్యం), జనవరి 11, ప్రభాతవార్త**

భగవాన్ శ్రీ సత్యసాయి బాబా మహాసమాధి దర్శనార్థం పుట్టపర్తి విచ్చేసిన రాష్ట్ర హైకోర్టు జడ్జి వి.సుజతను బుధవారం పుట్టపర్తి పట్టణంలోని ప్రశాంతి నిలయంలో ఉన్న శాంతిభవన్‌లో జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. బుధవారం శ్రీ సత్యసాయి 41వ వార్షిక క్రీడాసమ్మేళనంలో ముఖ్యఅతిథిగా పాల్గొనేందుకు రోడ్డు మార్గం ద్వారా ఆమె పుట్టపర్తికి విచ్చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ శాంతిభవన్ అతిథి గృహం వద్ద ఆమెకు పుష్పగుచ్ఛం అందించి స్వాగతంపలికారు. అనంతరం ఆమె గురువారం మహాసమాధి దర్శనానంతరం సాయంత్రం రైలు మార్గం గుండా బయలుదేరి వెళ్ళనున్నట్లు అధికారవర్గాలు తెలిపాయి.

← హైకోర్టు జడ్జి వి.సుజతకు పుష్పగుచ్చం అందిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

04ATP11_04ATP11.qxd 11-01-2023 PM 11:19 Page 1



# ప్రజలు ఆర్థికంగా స్వాలంభన సాధించడానికే పథకాలను తీసుకొచ్చిన జగన్

కదిరి, జనవరి 11 ప్రభాతవార్త

రాష్ట్రంలోప్రజలు ఆర్థికంగా స్వాలంభన సాధించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అనేక సంక్షేమ పథకాలను అమలుచేసి వారికి చేయూతని స్తున్నారనికదిరి ఎమ్మెల్యే డా.పివి సిద్దారెడ్డి పేర్కొన్నారు. ఇందులో భాగంగా బుధవారం కదిరి మండలం ఎగువపల్లి గ్రామ సచివాలయ పరిధిలోని కె.బత్తలపల్లి, హరిజనవాడ, నల్లగుట్ట తాండ, ఎగువపల్లి, చిన్న దిగువపల్లి గ్రామాల్లో ఎమ్మెల్యే గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వ హిం చారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేకు గ్రామ ప్రజలు పూలమాలలు వేసి మంగళ హారతలుతో ఘన స్వాగతం పలికారు. అనంతరం ఎమ్మెల్యే గ్రామం లోని ప్రతి గడపను సందర్శించి ముఖ్యమంత్రి అమలుచేస్తున్న సంక్షేమ పథకాలను గురించి అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని సమస్యలను తెలుసుకుని పరిష్కరించ దగ్గ విషాలను అక్కడికక్కడే పరిష్కరించారు. పరిష్కారం కాని సమస్యలను అధికారులతో చర్చించి వేగవంతంగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ క్రమంలో అర్హులైన వారికి పొజిషన్ సర్టిఫికెట్స్ కావాలని కోరగా, సర్టిఫికెట్స్‌తోపాటు ఇంటిని కూడామంజూరు చేస్తామని వారికి హామీ ఇచ్చారు. సిమెంట్ రోడ్లు వేయించాలని ఎమ్మెల్యేను అడగగా ఎక్కడ అవసరమో గుర్తించి ఎస్టిమేట్స్ వేయాలని ఇంజినీర్లను ఆదేశించారు. విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేయాలని తెలుపగా ట్రాన్స్‌కో ఏఈతో మాట్లాడి అదనపు పోల్స్ వేయాలని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి విద్యకు, వైద్యానికిప్రత్యేక ప్రాధాన్యతను ఇచ్చి నాడు నేడు కార్యక్రమం ద్వారా కార్పొరేట్ పాఠశాలల మాదిరిగా అత్యాధునికే సేవలను ముందుకు తీసుకొచ్చారన్నారు. ప్రతి సంక్షేమ పథకం నిజమైన లబ్ధిదారునికి చేరే విధంగా గ్రామ /వార్డు సచివాలయ వ్యవ స్థను తీసుకొచ్చి వాలెంటీర్ల ద్వారా లబ్దిదారుని ఇంటికి సంక్షేమ పథకాలు అందజేయడం జరుగుతుం దన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి చూసి ఓర్వలేక ప్రతిపక్ష పార్టీల నాయకులు ప్రభుత్వంపై బురదజల్లే కార్యక్రమాలు మానుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు హెచ్‌ఎండి ఇస్మాయిల్, జడ్పీ టీసి రాధాభాయి, మండల కన్వీనర్ ప్రకాష్, వైస్ ఎంపిపి ఆనంద్‌నాయక్, సర్పంచు ఈశ్వరయ్య, ఎంపిటిసి శివకుమార్ నాయుడు, సర్పంచులు మణి కంఠానాయక్, విశ్వనాథ్, ఆలయ కమిటీ చైర్మన్ గోపాలకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



గడపగడపలో సమస్యలు తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

# డిఐజి ఆకస్మిక తనిఖీ

## - విధి నిర్వహణలో బాధ్యతా రహితంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

సోమందేపల్లి, జనవరి 11 ప్రభాతవార్త

పోలీసు శాఖలో క్రమశిక్షణ ఉల్లంగించి విదులు నిర్వహిస్తే వారిపై కఠిన చర్యలు తప్పవని అనంతపురం రేంజ్ డిఐజి రవిప్రకాష్ పేర్కొన్నారు. బుధవారం మధ్యాహ్నం సోమందేపల్లి పోలీస్‌స్టేషన్‌ను ఆయన తనిఖీ చేశారు . క్రైం రికార్డులను పరిశీలించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ.. పోలీస్‌స్టేషన్‌కు వివిధ కేసుల నిమిత్తం వచ్చే అన్ని వర్గాలకు సముచిత న్యా యం చేస్తూ ఫ్రెండ్లీ పోలీసుగా పోలీసులు వ్యవహరించాల న్నారు. మండ లంలో ఎక్కువగా దొంగతనాలు, ఆత్మహత్యలు, మర్డర్లు పలు సందర్భాలలో చోటు చేసుకున్నాయని వాటిపై దృష్టి పెట్టి సునిశిత ప్రాం తాలలో తరచూ పికెటింగ్ ఏర్పాటు చేయాలన్నారు. జాతీయ రహదారుల ప్రమాదాలపై జాతీ య రహదారుల ప్రమాదాలు జరగకుండా కింది స్థాయి అధికారులను సమన్వయం చేసుకుని రోడ్డు భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. ప్రతి కూడలి లో సిసి కెమెరాలు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సందర్భంగా విలేకర్లు ఆయ నతో మాట్లాడుతూ.. ఒకరిద్దరు పోలీసులు పెనుకొండ వ్యాప్తంగా బియ్యం అక్రమ రవాణా, పేకాట, మట్కా, ఆన్‌లైన్ మట్కాలకు సహకరి స్తూ సామా న్యుల నడ్డి విరుస్తున్నారని వ సూళ్ల రాజాలుగా పేరు గాంచారని, అటువంటి వారిపై దృష్టి సారించాలని కోరారు. స్పందిస్తూ డిఐజి విధి నిర్వహణలో భాద్యతా రహితంగా అలసత్వం వహిస్తూ అక్రమార్కులకు చేయూతనందిస్తూ వారి కార్యకలాపాలకు సహక రిస్తున్న సిబ్బందిపై నిఘా పెంచుతామని వారి ఆటకట్టిస్తూ క్రమశిక్ష ణతోపాటు కఠిన చర్యలు తప్పకుండా తీసుకుంటామన్నారు. సైబర్ నేరగాళ్ల వ్యవహారంపై పోలీసులు అప్రమత్తంగా మెలగాలని, పండుగల వేళ గ్రామ వేడుకల వేల నిరంతర పర్యవేక్షణ నిర్వహిస్తూ గ్రామాల్లో శాంతి భద్రతలు కాపాడాలన్నారు. తనిఖీల్లో సోమం దేపల్లి ఎస్ఐ విజయ్‌కుమార్, సిబ్బంది ఉన్నారు.




పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ, సిబ్బందిని ప్రశ్నిస్తున్న డిఐజి రవిప్రకాష్



విలేకర్లతో మాట్లాడుతున్న డిఐజి రవిప్రకాష్

# టీడీపీ సోషల్ మీడియా సలహాదారుగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

## - కీలక నిర్ణయం తీసుకున్న అధినేత నారా చంద్రబాబునాయుడు

ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ సోషల్ మీడియా సలహాదారుగా ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ నియమితులయ్యారు. ఈ మేరకు పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారు. ప్రస్తుతం ఐ టీడీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింత కాయల విజయ్ ఆధ్వర్యంలో నడుస్తుండగా ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్‌తో పాటు సలహాదారుగా నియమితులైన పార్టీ జాతీయ అధికార ప్రతినిధి జీవీ రెడ్డిలు చింతకాయల విజయ్‌కు సహకారం అందించనున్నారు. రాష్ట్రం లో వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలు, అవినీతి అక్రమాలను సోషల్ మీడియా ద్వారా ఎప్పటికప్పుడు ప్రజలకు వివరిస్తూ వారిని చైతన్యపరుస్తూ ప్రజా సమస్యలపై పోరాటాలకు పార్టీ శ్రేణులను సన్నద్ధం చేస్తారని పార్టీ వర్గాలు తెలిపాయి.



ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్

## శ్రీవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్

### - సోదరుడు, కుటుంబ సభ్యులతోపాటు కొండకు



శ్రీవారి దర్శనం అనంతరం కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు

ఉరవకొండ, జనవరి 11 ప్రభాతవార్త

తిరుమల దివ్య క్షేత్రంలో కొలువైన కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వరస్వామి వారిని బుధవారం ఉరవకొండ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మెన్ పయ్యావుల కేశవ్ దర్శించుకున్నారు. ఎమ్మెల్యే తన సతీమణి హేమలత, కుమారులు విక్రమ సింహా, విజయసింహాలతోపాటు సోదరుడు, టీడీపీ సీనియర్ నేత పయ్యావుల శ్రీనివాసులు ఆయన సతీమణి పద్మావతి, సోదరి యామిని ఆమె కుమారుడు వినీత్‌తో కలిసి ఉదయం వీఐపీ బ్రేక్ దర్శనం సమయంలో శ్రీవారిని చివరిరోజు వైకుంఠ ద్వారం గుండా దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను పట్టు వస్త్రాలతో సత్కరించి శ్రీవారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కొత్త సంవత్సరంలో రాష్ట్రం అభివృద్ధి చెందాలని సకాలంలో వర్షాలు కురిసి అందరి జీవితాల్లో సుఖ సంతోషాలు వెల్లివిరియాలని శ్రీ వెంకటేశ్వరస్వామిను వేడుకున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.

# ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

## - రాబోవు రోజుల్లో వైసీపీ పట్టం కట్టాలి

## - గడపగడప కార్యక్రమంలో ప్రభుత్వ విఫ్ కాపు



సంక్షేమ పథకాలను వివరిస్తున్న ప్రభుత్వ విఫ్

రాయదుర్గం, జనవరి 11 ప్రభాతవార్త

రాయదుర్గం మండల పరిధిలోని జుంజురంపల్లి గ్రామ పంచాయతీ మాల్యాకపురం గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమానికి రాయదుర్గం ఎమ్మెల్యే ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి పాల్గొని గడప గడపకు వెళ్లి రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడున్నర్ల పాలనలో అమలు చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను గురించి ప్రజలకు వివరించారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా భావించే జగనన్ననే ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం మండల అధ్యక్షు లు జెడ్పిటిసి, ఎంపిపిటిసిలు, సర్పంచ్, కోఆప్షన్ మెంబర్లు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# నవ రత్నాల పేరుతో నవ మోసాలు




ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటునన్న పల్లె రఘునాథరెడ్డి

( మొదటి పేజీ తరువాయి ) అడిగి తెలుసుకుని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, నిత్యవసరాల ధరల పెరుగుదల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పల్లె రఘునాథరెడ్డి మాట్లాడుతూ ఒక్క చాన్స్ అంటూ అధికారంలోకి వచ్చిన జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి పథంలో రాష్ట్రాన్ని నడుపుతారని అందరూ అనుకుంటే అందుకు భిన్నంగా ఈ మూడున్నరేళ్ళలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి ఈ రాష్ట్రాన్ని నెట్టాడన్నారు. వైసీపీ ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని 2024 ఎన్నికల్లో ఆ పార్టీకి ప్రజలు తగిన గుణపాఠం చెప్పడం ఖాయమన్నారు. తెలుగుదేశం పార్టీ హాయాంలో ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ అన్నీ వర్గాలకు న్యాయం చేసి ఆదుకోవడం జరిగిందన్నారు.

ప్రస్తుతం ప్రభుత్వం సంక్షేమ పథకాల పేరుతో నామమాత్రంగా డబ్బులు విదిల్చి మద్యం, పన్నులు, నిత్యా వసర సరుకులు దరలు పెంచడం ద్వార ప్రజల నుంచి రెట్టింపు మొత్తం వసూలు చేస్తోందని, సంక్షేమ పథకాల ప్రచారానికి వేలకోట్ల రూపాయల ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తోందని దుయ్యబట్టారు. టీడీపీ అధ్యక్షులు చంద్రబాబు నాయుడుకు రాష్ట్రంలో వస్తున్న ప్రజాదారణ చూసి ఓర్వలేకనే ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అధికారాన్ని అడ్డుపెట్టుకొని చీకటి జీఓలు తీసుకొచ్చి రాష్ట్రంలో అడ్డుకుంటున్నారని మండిపడ్డారు. వైసీపీ ప్రభు త్వంలో ప్రజలపై దౌర్జన్యాలు, అక్రమాలు, భూ దందాలు పెరిగిపోయి ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని పేర్కొన్నారు. ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు స్వస్తి పలకకపోతే టీడీపీ చూస్తూ ఊరుకునేది లేదని, తీవ్ర పరిణామాలు తప్పవని పాలకులకు హెచ్చరించారు. ప్రజల పక్షాన టీడీపీ ఎప్పుడు పోరాటాలు చేస్తుందని గుర్తుచేశారు. రానున్న ఎన్ని కల్లో చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిని రాష్ట్రాన్ని కాపాడుకోవాల్సి న బాధ్యత మన అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మైలేశంకర, అన్నం లక్ష్మినారాయణ, మధు సూద న్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మైనార్టీ నాయకులు అబ్బాస్‌ఖాన్, బాల్‌రెడ్డి, కిరణ్, వేణుగోపాల్, శ్రీరా ములు, మహేంద్ర, పవన్‌నాయక్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రూ. 2 కోట్ల స్థలాన్ని కాపాడాం

## - కేసు నమోదుపై స్పందించిన కమీషనర్, ఎసిపి

హిందూపురం, జనవరి 11 ప్రభాతవార్త

మున్సిపాలిటీ పరిధిలోని బెంగుళూరు రోడ్డులో ప్రశాంత్‌నగర్ సమీపంలో వున్న మారుతి లేఅవుట్‌లో స్థలం విషయంలో హిందూపురం మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, ఇతర మున్సిపల్ ఉద్యోగులపై స్థానిక టూటౌన్ పోలీసుస్టేషన్‌లో కేసు నమోదు కాగా దీనిపై కమీషనర్ స్పందించారు. బుధవారం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో కమీషనర్‌తో పాటు ఎసిపి ఆనంద్‌కుమార్ విలేకరులతో మాట్లాడుతూ వివరాలు వెల్లడించారు. ఈ సందర భంగా ఆ స్థలానికి సంబంధించి మున్సిపల్ లేఅవుట్ మా ్యప్‌ను ప్రదర్శించారు. వారు మాట్లాడుతూ రామలింగం అనే వ్యక్తి లేఅవుట్ వెంచర్‌ను 1.27 ఎకరాల్లో వేశారన్నారు. హిందూపురం పార్ట్-1 సర్వేనెంబర్ 397/2బికు చెందిన ఈ స్థలంలో నిబంధనల మేరకు రిజర్వు స్థలంగా మున్సిపాలిటీకి ఆయన 12.75 సెంట్ల స్థలాన్ని 12/12/90లో ఇవ్వడం జరిగిందని చెప్పారు. ఇది డాక్యుమెంట్ 3320/1990గా నమోదైందని తెలిపారు. దాదాపు 2 కోట్ల విలువైన ఈ మున్సిపల్ స్థలం పరిశీలనకు 2021 డిసె ంబర్ 7న వెళ్లామని ఇందులో 20/25 సైజులో ఓ పాత షెడ్డు గుర్తించి ఇది ఆక్రమణ జరిగిందని తెలిసిందన్నారు. దీంతో అదే సంవత్సరం డిసెంబర్ 10న ఆ స్థలం చుట్టూ రక్షణ కోసం మున్సిపల్ పెన్సింగ్ వేశామన్నారు. ఇందులో ఇది మున్సిపల్ స్థలం అని కూడా బోర్డు నాటడం జరి గింద న్నారు. కాగా గతంలో పెన్సింగ్ కొంత ధ్వంసం చేశారన్న సమా చారంతో ఆ ప్రాంతానికి వెళ్లి సిసి పుటేజిలు పరిశీలి ంచగా అందులో గుర్తించిన వ్యక్తుల ఆధారంగా దేవరా జు అనే వ్యక్తిపై 2022 జనవరి 21న ఫిర్యాదు చేయగా కేసు నమోదు కావడం జరిగింద న్నారు. అయితే మున్సిపల్ స్థలం కాపాడేందుకు చేసిన ప్రయత్నాన్ని అడ్డుకునేందుకు అతను తమపై అసత్యపు కేసు పెట్టించాడని వారు ఆరోపించారు. విలువైన మున్సిపల్ స్థలం కబ్జా కాకుండా కాపాడేందుకు ప్రయత్నించామన్నారు. తమపై తాజాగా నమోదైన కేసును మున్సిపాలిటీ తరుపున ఎదుర్కొంటామన్నారు.



లేఅవుట్ మ్యాప్‌ను చూపుతున్న అధికారులు

# అభివృద్దే మా లక్ష్యం - గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

పామిడి, జవనరి 11 ప్రభాతవార్త

అభివృద్దే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని గుంతకల్లు ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి పేర్కొన్నారు. గ్రామపంచాయతీ పరదిలోని 3వ వార్డులో బుధవారం జరిగిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి ప్రతి ఇంటికి ప్రభుత్వం అదిస్తున్న పథకాలను వివరిస్తూ ముద్రించిన బ్రోచర్లను అందజేశారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న పథకాలే రాబోవు ఎన్నికల్లో వైసీపీకి శ్రీరామ రక్షగా నిలుస్తాయని తద్వార మరో 30 ఏళ్ళు ఆయన ముఖ్యమంత్రిగా ఉంటారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈకార్యక్రమంలో వైసీపీ రూరల్ కన్వీనర్ పాళ్యం నారాయణరెడ్డి, కిసాన్‌సెల్ రాష్ట్ర కార్యదర్శి లావనూరు మధుసూదన్‌రెడ్డి, గుత్తి మార్కెట్‌యార్డ్ మాజీ చైర్మెన్ పెమ్మక చెన్నకేశవరెడ్డి, రాష్ట్ర మైనార్టీసెల్ ఎగ్జిక్యూ టివ్ మెంబర్ బిబిఎస్ ఆసిఫ్, నాయకులు జానకిరామిరెడ్డి, చుక్కలూరు రామ కృష్ణారెడ్డి, జోజోడే కుమార్, నీలూరు రమణారెడ్డి, హరినాథ్‌రెడ్డి, రజాక్, సాలెహా, మహబూబ్ బాషా, అనుం పల్లి సూరి, తవిశెల కృష్ణారెడ్డి, మునగల రంగనాయకులు, పార్వతీశ్వర్‌రెడ్డి, నక్కా ఓబుళేసు, రామచంద్ర, ఆనంద్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.



మహిళలకు పథకాలను వివరిస్తున్న ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి

# జగనన్న తోడు క్రింద 11,643 మందికి లబ్ధి

( మొదటి పేజీ తరువాయి ) మెప్మా టౌన్ ఇంచార్జ్ రమాదేవి, చిరువ్యాపారులు పాల్గొన్నారు. అనంరతం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని 32 మండలాల పరిధిలో 10,240 మంది లబ్ధిదారులకు 10,24,00,000 రూపాయలను, జిల్లాలోని ధర్మవరం, హిందూపురం, కదిరి, మడకశిర, పుట్టపర్తి అర్బన్ పరిధులలోని 1,394 మంది లబ్ధిదారులకు 1,39,40,000 రూపాయలను పంపిణీ చేయడం జరిగిందన్నారు. గతంలో రుణాలు పొందిన 19,981 మందికి వారి బ్యాంకు ఖాతాలకు రూ.48.20 లక్షల వడ్డీ జమ చేయడం జరిగిందన్నారు. అందులో జిల్లాలోని 32 మండలాల పరిధిలో 15,870 మంది లబ్ధిదారులకు 36,98,904 రూపాయలు మరియు 5 మున్సిపాలిటీల పరిధిలో4,111 మంది లబ్ధిదారులకు రూ.11,21,128లను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సాంప్రదాయ కళాకారులతో సహా చిన్న వ్యాపారులు, వీధి వ్యాపారుల ఆదాయాలను స్థిరీకరించడం ద్వారా ప్రైవేటు వడ్డీ వ్యాపారులపై ఆధారపడకుండా వారి ఆదాయాలను మెరుగుపరిచేందుకు రూ.10 వేలను సున్నా వడ్డీతో రుణాలు అందించేందుకు జగనన్న తోడు పథకాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకం క్రింద రుణాలు పొందిన లబ్ధిదారులు సకాలంలో తిరిగి చెల్లించాలన్నారు. అర్హులైన లబ్ధిదారులు ఇంకా ఎవరైనా ఉంటే వారు కూడా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, అనంతరం వారికి కూడా లబ్ధి చేకూర్చడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులకు జగనన్న తోడు వడ్డీ రాయితీ క్రింద మంజూరైన రూ.48.20 లక్షల మెగాచెక్‌ను జిల్లా కలెక్టర్ తదితరులు పంపిణీ చేశారు.



ప్రత్యక్ష ప్రసారాన్ని వీక్షిస్తున్న జిల్లా కలెక్టర్ తదితరులు

# సంభ్రామాశ్చర్యం సత్యసాయి క్రీడా సమ్మేళనం

( మొదటి పేజీ తరువాయి ) సాంస్కృతిక క్రీడా విన్యాసాలను అద్భుతంగా ప్రదర్శించారు. కేవలం నెల రోజుల పాటు అనతికాలంలో తర్ఫీదు పొంది అద్భుతాలను ఆవిష్కరించారు. విద్యలో విలువలను అందించి విద్యార్థులలో మానసికోల్లాసాన్ని పెంపొందించే సాంస్కృతిక క్రీడా సమ్మేళనం ప్రపంచంలో మర్కెడా లేని విధంగా సాక్షాత్కరించుకుంది. కె.జి.నుండి పి.జి. వరకు సాయి విద్యార్థులు క్రమశిక్షణ, నడవడి, అంకురిత దీక్ష ఈ క్రీడా సమ్మేళనంలో ప్రదర్శించబడింది. విభిన్న సంస్కృతులు, విభిన్న మతాలు, విభిన్న దేశాల సంస్కృతి, సాంప్రదాయాల ప్రదర్శనకు శ్రీసత్యసాయి హిల్‌వ్యూ స్టేడియం వేదిక అయ్యింది. ప్రపంచ క్రీడల సమాహారాన్ని ప్రతిభింభించేలా శ్రీ సత్యసాయి సాంస్కృతిక క్రీడా సమ్మేళనం జరిగింది. క్రీడా విన్యాసాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, జిమ్నాస్టిక్స్, మార్షల్ ఆర్ట్స్, బంగీజంప్, లాంగ్ జంప్, బైక్‌రేస్‌లు, కరాటే, కర్రసాము, కత్తిసాము, అగ్నికీలల ప్రదర్శనలు, వైద్యం, సైకిల్, చైనా డ్రాగన్ విన్యాసాలు, యుగవతారి సత్యసాయి ఆశేష భక్తజనం ప్రేక్షకుల కళ్ళు మిరుమిట్లు గొలిపే ప్రదర్శనలు సత్యసాయి హిల్ వ్యూ స్టేడియం మారుమ్రోగింది. ఈ కార్యక్రమానికి శ్రీ సత్యసాయి సెంట్రల్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ ఆర్.జె.రత్నాకర్, ఛాన్స్‌లర్ చక్రవర్తి, సభ్యులు నాగానంద, డాక్టర్ మోహన్, మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, కలెక్టర్ బసంత్‌కుమార్, ఎస్పి రాహుల్‌దేవ్ సింగ్, అడిషనల్ ఎస్పి రామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

















"మార్నింగ్ నిద్ర లేవటంతోనే హుషారైన 'వార్త'తో లేవటం స్టార్ట్ అయ్యింది. మనందరం గర్వపడేలా ఎంటైర్ ఇండియన్‌ఫిల్మ్ ఇండస్ట్రీ గర్వపడేలా గోల్డెన్ గ్లోబ్ అవార్డు 'నాటు నాటు .. ఒరిజినల్ స్కోర్ విభాగంలో ఎంఎం కీరవాణికి రావటం అందరికీ గర్వకారణం... మరోసారి ఎంఎం కీరవాణి గారికి, ఎస్ఎస్ రాజమౌళిగారికి, దానయ్యగారికి లిరిసిస్ట్ బోస్ గారికి, సింగర్స్‌కు అభినందనలు నటించి , డ్యాన్స్ చేసి మెప్పించిన తారక్, రామ్‌చరణ్‌లకు కూడ నా అభినందనలు. నాకు ఇది చాలా ప్రౌడ్ మూమెంట్.."

# కష్టపడకూడదు అనుకుంటే రిటైర్ అయిపోవటం బెటర్..

మెగాస్టార్ చిరంజీవి, మాస్ మహారాజా రవితేజ, దర్శకుడు బాబి కొల్లి మోస్ట్ అవైటెడ్ మూవీ 'వాల్తేరు వీరయ్య'.. అభిమానులకు,ప్రేక్షకులకు థియేటర్లలో పూనకాలు తెప్పించటానికి సిద్ధంగా ఉంది.. ఈచిత్రంలో చిరు సరసన శ్రుతిహాసన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ భారీస్థాయిలో నిర్మిస్తున్నారు.. దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే విడుదలైన పాటలు, టీజర్‌కు అనూహ్య స్పందన వచ్చింది.. ఈచిత్రం సంక్రాంతి కానుకగా ఈనెల 13న విడుదల కానుంది. ఈసందర్భంగా మెగాస్టార్ చిరంజీవితో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..

**'వాల్తేరు వీరయ్య' అంటూ వింటేజ్ 'చిరు'ను గుర్తుచేస్తున్నారు. ఆ యంగ్ ఏజ్ మళ్లీ వచ్చినట్టు ఉందా?**

ఆ కాన్ఫిక్ట్ నాలోనే ఉంది.. నాకిష్టమైన , కష్టపడి చేసేదైనా కమర్షియల్ ఆడియెన్స్, ఫ్యాన్స్ ఎలా అయితే స్పందిస్తారో.. దాన్నిఊహించుకుని ఇంకా బాగా చేస్తాను.. వైవిధ్యమైన పాత్రలు చేయాలని తపన పడతాను.. అందులో భాగంగానే విశ్వనాద్, బాపు గారితో శుభలేఖ నుంచి స్వయంకృషి, ఆపద్బాంధవుడు, లాంటి సినిమాలు చేసినా, మంత్రిగారి వియ్యంకుడు చేసినా. ఖైదీ చేసేటపుడు ఎంతో తపన పడిచేశా... ఇవన్నీ నా తాప త్రయం నుంచి వచ్చిన అవుట్ కమ్. అంతేకాక ఆడియెన్స్‌కి ఏం కావాలి? అనేది డెలివరీ చేయటం మన కర్తవ్యం అనుకునే వాడిని.. ప్రొడ్యూ సర్లు, బయ్యర్లు బాగుండాలి అని ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చేవాడిని.. కమ్ బ్యాక్ అనుకున్న సమయంలో ఎప్పటి నుంచో చేయాలి అనుకుంటున్న 'సైరా..' డిఫరెంట్ పాత్రలు , సాంగ్స్ హీరోయిన్స్ లేకుండా చేయాలి అనుకున్న దానికి 'గాడ్‌ఫాదర్' చేయటం జరిగింది. ఇవి చేస్తున్న పుడు శాటిస్ ఫ్యాక్షన్ ఉంటుంది.. అవి కూడ గౌరవప్రదంగా హిట్స్ అయ్యాయి.. ప్రేక్షకులు ఏం కోరుకుంటున్నారు అనే ప్రయత్నంలో ఈ 'వాల్తేరు వీరయ్య' సినిమా చేశాను.. ఇది 100శాతం అందరినీ అలరిస్తుంది.. వింటేజ్ చిరు ను అందరూ గుర్తుచేసుకుంటారు. ఇందులో ఒక రౌడీ అల్లుడు, ఒక ఘరానా మొగుడు, ఒక ముఠా మేస్త్రీ , అన్నయ్యలో ఎలా చేశానో,... ఇవన్నీ రీకలెక్ట్ చేసుకునేలా అవకాశం ఇచ్చిందీ చిత్రం.. మార్నింగ్ షూటింగ్‌కు వెళ్లినప్పటి నుంచి వైబ్రేట్ అవుతుండేవాడు. ఇది కదా మన ఏరియా అని అన్పి స్తుంది.. సినిమా చేస్తున్నం తసేపు ఎంతో ఉత్సా హాన్ని ఇచ్చింది.. షూటింగ్‌లో చాలా ఎంజాయ్ చేశాను. ఇంటికి వెళ్లాక తిని, పడుకోవటం కదా అన్పించింది.. షూటింగ్ అంటే అంత ఉత్సా హంగా వచ్చే వాడిని.. మొత్తానికి కారణం డైరెక్టర్ బాబీ.. తన నా నుంచి ఏం ఎక్స్‌పెక్ట్ చేస్తున్నాడో అలా చేసేవాడిని.

> విశ్వనాద్, బాపు గారితో శుభలేఖ నుంచి స్వయంకృషి, ఆపద్బాంధవుడు, లాంటి సినిమాలు చేసినా, మంత్రిగారి వియ్యంకుడు చేసినా. ఖైదీ చేసేటపుడు ఎంతో తపన పడిచేశా... ఇవన్నీ నా తాప త్రయం నుంచి వచ్చిన అవుట్ కమ్. అంతేకాక ఆడియెన్స్‌కి ఏం కావాలి? అనేది డెలివరీ చేయటం మన కర్తవ్యం అనుకునే వాడిని.. ప్రొడ్యూ సర్లు, బయ్యర్లు బాగుండాలి అని ఫస్ట్ ప్రిఫరెన్స్ ఇచ్చేవాడిని..

**150 సినిమాలు చేశారు.. ఈ మేరకు మీకున్న అనుభవంతో డైరెక్టర్‌ని కన్విన్స్ చేసేటపుడు ఎలాంటి ఫ్రీడమ్ ఇస్తారు? డైరెక్టర్ కావాల్సింది రాబట్టు కోవటానికి మీరు ఎలాంటి వాతావరణం క్రియేట్ చేశారు?**

మీరు ఎపుడైనా గమనించారో లేదు.. నేను మానిటర్ వైపుచూశాను.. ఫైట్‌మాస్టర్, డ్యాన్స్ మాస్టర్ ఎవరైనా షాట్ ఓకే అన్నాకే అక్కడి నుంచి కదలు తాను.అప్పటి వరకు అలాగే ఉండిపోతా.. నేను చేసింది నాకు తెలిసిపోతుంది.. నేను నాకు ఓకే కోసం ఎదురు చూడను.. వాళ్ల ఓకే కోసం వెయిట్ చేస్తాను. ఒక కొత్త యాక్టర్‌ను డీల్ చేసేట పుడు ఎంత కంఫర్ట్ ఇస్తారో అలా డీల్ చేస్తాను. అమితాబ్ బచ్చన్‌గారు ఇంకా కష్టపడతారు.. ఎంతో మందికి ఇన్‌స్పిరేషన్. కష్టపడకూడదు అనుకుంటే రిటైర్ అయిపోవటం బెటర్.. స్టార్టింగ్ లో ఉన్న ఉత్సాహం ఇదే రోజున కూడ లేకపోతే రైటర్ అయిపోవటం కరెక్ట్ అని అంటున్నా.. కష్టపడాలి.. కష్టపడాలి అంటే నువ్వు ఆకలితో ఉండాలి. అర్ధాకలితో ఉండాలి .



> ప్రేక్షకులు ఏం కోరుకుంటున్నారు.. అనే ప్రయత్నంలో ఈ 'వాల్తేరు వీరయ్య' సినిమా చేశాను.. ఇది 100 శాతం అందరినీ అలరిస్తుంది.. . వింటేజ్ చిరు ను అందరూ గుర్తుచేసుకుంటారు. ఇందులో ఒక రౌడీ అల్లుడు, ఒక ఘరానా మొగుడు, ఒక ముఠా మేస్త్రీ , అన్నయ్యలో ఎలా చేశానో... ఇవన్నీ రీకలెక్ట్ చేసుకునేలా అవకాశం ఇచ్చిందీ చిత్రం..

**ఇన్నేళ్ల తర్వాత కూడ ఈ ఆకలి, కసి, ఇంకా ఏదో చేయాలి అని, ఆ ఎలిమెంట్ ఏంటి?**

కేవలం ప్రేక్షకుల ఆదరణ, వాళ్లు ఆదరిస్తు న్నారు కాబట్టే ఈ డ్రైవింగ్ ఫోర్స్.. 250 అడుగుల నుంచి బంగి జంప్ చేస్తేనాకు కాళ్లు వణికాయి.. అయినా ఫ్యాన్స్ రియాక్షన్ ఊహించుకుని చాలా రిలాక్స్‌గా దూకాను.

**రవితేజతో మీ కంఫర్ట్ జోన్ ఎలా ఉంది?**

అప్పటికీ, ఇప్పటికీ ఉన్న ఇమేజ్‌కి డిఫరెన్స్ ఏమీచూపించడు.. అంతే సరదాగా, ఆరోజు ఎలా ఉన్నాడో , ఈరోజు కూడ అలాగే ఉన్నాడు.. అప్పటి క్రమశిక్షణ, అదే ఆహారపు అలవాట్లు, అదేవిధంగా ఉన్నాడు.

**నిర్మాతల గురించి?**

వాళ్ల లాంటి ప్రొడ్యూసర్స్ చాలా రేర్.. మిగతా వాళ్లను తక్కువ కామెంట్స్ చేసినట్టు కాదు. లాభాపేక్షతో కాకుండా, ఒక ప్యాషన్‌తో సినిమాలు చేస్తున్నారు. నేను వార్నింగ్ చేస్తుంటా.. వెనుకా ముందు చూసుకోకుండా ఖర్చు చేయటం కరెక్ట్ కాదు అని.. మీలాంటి నిర్మాతలు కావాలి, ప్రొటెక్ట్ చేసుకోవటం మా బాధ్యత. డైరెక్టర్‌కు అప్పటికీ చెబుతూనే ఉంటా. డైరెక్టర్స్ ఎక్కువ వర్క్ చేస్తే నిర్మాతల ఖర్చు మిగులుతుంది. ప్రొడ్యూసర్లు బాగుండాలి.

**చిరంజీవి సినిమా సంక్రాంతికి వస్తుంది అంటే. థియేటర్లలో మోత ఉంటుంది. ఈ సినిమా లాస్ట్‌కి ఎలా?**

మా సంస్థలోనే ఈ సంక్రాంతికి రెండు సినిమాలు అనగానే, హెల్దీగా ఫీల్ అయ్యా. బయర్లు ఇబ్బంది పడతారేమో అని , ఒక రోజు గ్యాప్ ఉంటే బావుంటుంది అని నేనే ముందు అడిగా..

**ఈసినిమాలో మీ షర్ట్స్ బాగున్నాయి. ట్రెండ్ అయ్యే అవకాశం ఉందా?**

గ్యాంగ్ లీడర్, కొన్ని చిత్రాల్లో ఇలా వాడాను.. సుస్మిత డిజైన్ చేసింది..చాలా బాగా వచ్చింది.. ట్రెండ్ అవుతాయో లేదో చెప్పలేను.

**30ఏళ్లుగా మీ గ్రేస్, స్టైల్ మారలేదు?**

ఎలాంటి టెక్నాలజీ, అడ్వాన్స్ వచ్చినా .. కంటెంట్‌ను ఎక్కువగా నమ్ముకుంటా.. బాబీ కూడ అంతే. అందుకే మాకు ఇద్దరికీ కుదిరింది.. అవసరం మేరకు టెక్నాలజీ వాడుకోవటం సబబు.. ఫ్యాన్‌గా ఇష్టపడినా సరే.. డైరెక్టర్‌గా బాబీ ఎక్కువ మార్కుల సంపాదించారు.నాకు ఏం కావాలి అనే దానికంటే కూడ, ఆడియెన్స్‌కి ఏం కావాలి ,మంచి కమర్షియల్ మూవీస్ చేయాలని ఉంది.. రవితేజ పాత్ర సినిమాకు , కథకి బాగుంటుంది అని అన్పించి తీసుకోవటం జరిగింది.. కథ మాత్రం మారలేదు.. ఫ్యాన్ బాయ్‌కి వచ్చిన ఐడియా అయ్యి ఉండొచ్చు.. అందుకే రవితేజ డైలాగ్ చెప్పిన డైలాగ్ థియేటర్లలో బాగుంటుంది అని అనుకుంటున్నా..

**బాబీ కథ చెప్పినపుడు మిమ్మల్ని ఇన్‌స్పైర్ చేసిన పాయింట్ ఏంటి?**

ఎమోషన్ ఏం ఉంది అని చూశా... అది చాలా బాగుంది.. ఎవరైనా కథ చెబుతుంటే అంతా వింటారు.. నేను చూస్తాను.

**శృతిహాసన్‌తో మీ డాన్స్,కెమిస్ట్రీ ఎలా ఉంది?**

మై ఫ్రెండ్, లెజెండ్ కమల్‌హాసన్ కూతురు . డిఎన్ఏలోనే డ్యాన్స్ ఉంటుంది. డ్యాన్స్ అలవోకగా చేస్తుంది.

**ఇపుడు కథల విషయంలో కోత ఉందా?**

లేదండీ. . చాలా కొత్త దర్శకులు మంచి మంచి కథలతో వస్తున్నారు.. అర్జున్‌రెడ్డి, ఉప్పెన, జాతిరత్నాలు, పెళ్లిచూపులు ఇవన్నీ మంచి కంటెంట్ ఉన్న కథలే కదా.. చాలా మంచి ప్రతిభ ఉన్న దర్శక, రచయితలు వస్తున్నారు. కథల విషయంలో కొరత లేదు.

**రీమేక్ సినిమాలు చేయటం రిస్క్‌తో కూడుకున్నదా?**

ఒక రీమేక్ కథ చేస్తున్నపుడు మన హీరో ఇందులో ఎలా ఉంటాడనే క్యూరియాసిటీ ఉంటుంది. గాడ్‌ఫాదర్ విజయానికి కూడ ఇదే. కొన్ని మంచి మార్పులు చేసి ఇది చేశాం.. అప్పటికే ఆ సినిమా మాతృక చూసినప్పటికీ గాడ్‌ఫాదర్‌ని కూడ ప్రేక్షకులు ఆదరించారు. ఇపుడు వేదాలం రీమేక్ చేస్తున్నాను. దీన్ని కూడ చాల డిఫరెంట్‌గా ప్రజంట్ చేస్తున్నాం.

**దేవిశ్రీ మ్యూజిక్ గురించి?**

దేవిశ్రీ చాలా ఎనర్జిటిక్‌గా ఉంటాడు.. వాల్తేరు వీరయ్య మ్యూజిక్ చాలా మనసు పెట్టి చేశాడు.. నవ్వు శ్రీదేవి నేను చిరంజీవి పాట చాలా చిలిపితనంతో రాసి చేశాడు.. అలాగే బాస్ పార్టీ కూడ ఇందులో ఉండే పాటలన్నీ నాకు ఇష్టం. నీకేమో అందం ఎక్కువ పాట కూడా నాకు చాలా ఇష్టం.. నా ఫేవరేట్‌సాంగ్ ఇది.

**తదుపరి ప్రాజెక్టులు?**

ప్రస్తుతం మెహర్ రమేష్ దర్శకత్వంలో భోళాశంకర్ చేస్తున్నాను. నా తదుపరి ప్రాజెక్టుల వివరాలను త్వరలో తెలియజేస్తాను.

# మన తెలుగు 'నాటు..నాటు..'కు అంతర్జాతీయ గోల్డెన్ గ్లోబ్ పురస్కారం



జక్కన్న రాజమౌళి తెరకెక్కించిన ట్రెండ్ సెట్టర్ ఆర్ఆర్ఆర్ సినిమాలో మరో అంతర్జాతీయ పురస్కా రాన్ని సొంతం చేసుకుంది.. ఆస్కార్ తర్వాత అత్యంత గౌరవప్రదమైన అంతర్జాతీయ పురస్కారంగా పేరు న్న గోల్డెన్ గ్లోబ్ అవార్డు వేడుకలో తెలుగు సంగీత దర్శకుడు ఎంఎం కీరవాణి





స్వరపరిచిన నాటు నాటు సాంగ్‌కు బెస్ట్ ఒరిజినల్ స్కోర్ అవార్డు లభించింది. అంతార్జాతీయ వేదికపై మన హిట్ సాంగ్ నాటు ..నాటు సాంగ్ రికార్డు సృష్టిం చింది.. ఈ అవార్డు దక్కటం పట్ల కీరవాణి సంతోషం వ్యక్తంచేశారు. చాలా సంతోషంగా ఉందని, ఈ సంతోష సమయాన్ని నా సతీమణితో పంచుకోవటం మరింత ఆనందంగా ఉందన్నారు. నా సోదరుడు రాజమౌళికి ఈ అవార్డు దక్కాలి అన్నారు. రాహుల్ సిప్లిగంజ్‌కు ధన్యవాదాలు అన్నారు. నాకు మద్దతు ఇచ్చినవారందరికీ కూడ కృతజ్ఞతలు అని తెలిపారు. నా కుమారుడు కాలభైరవ కూడ అద్భుతమైన సహకారం అందించాడని పేర్కొన్నారు.

**దేవుడు ఇపుడు కరుణించి వరం ఇచ్చినట్టుగా అన్పిస్తోంది: పాట రచయిత చంద్రబోస్**




ఈ రోజు నా జీవితంలో మరచిపోలేని మధుర క్షణం. నాటు నాటు సాంగ్ విశ్వవేదికపై విజయాన్ని సొంతం చేసుకుంది.. రచయితగా ఎంతో సంతోషంగా ఉంది. ఇన్ని సంవత్సరాల సినీప్రస్థానంలో 850 సినిమాల్లో 3,600 పాటలకు సాహిత్యం అందించాను.. తొలిసాంగ్‌నుంచి ఇవాల్టి వాల్తేరు వీరయ్య పాట వరకు ప్రతిపాటకు కూడ ఒక తపస్సు మాదిరిగా కష్టపడతాను.. ఇన్నాళ్లకు అన్ని సార్లు తపస్సు చేస్తే దేవుడు ఇపుడు కరుణించి వరం ఇచ్చినట్టుగా అన్పిస్తోంది..

**గెలుపు మాత్రమే కాదు..అంతకు మించిన విజయం: యంగ్‌టైగర్ ఎన్టీఆర్**



త్రిపుల్ ఆర్‌కి అంతార్జాతీయ వేదిక రెడ్‌కార్పెట్‌పై యంగ్ టైగర్ ఎన్టీఆర్ స్పందించారు. రాజమౌళి గారితో పని చేయటం వల్ల ఆయన ట్రాక్ రికార్డును దృష్టిలోపెట్టుకోవటం వల్ల గమనిస్తే. తప్పకుండా మేం గెలుస్తామనే నమ్మకం ఏర్పడింది. ఇపుడు మేం చూస్తున్నది కేవలం గెలుపు మాత్రమే కాదు..అంతకుమించిన విజయం మెన్నామధ్య జపాన్ లోనూ, ఇపుడు అమెరికాలోనూ అంటూ పేర్కొన్నారు.

**బ్యూటీఫుల్ టార్చర్ ఇక్కడి దాకా తీసుకొచ్చాయి: రామ్‌చరణ్**



అందమైన టార్చర్, అద్భుతమైన లుక్ మమ్మల్ని ఇక్కడిదాకా నడిపిం చాయని మెగాపవర్‌స్టార్ రామ్‌చరణ్ అన్నారు. తన ఫేవరేట్ మార్వెల్ స్టార్ కెప్టెన్ అమెరికా అని అన్నారు. నాటు నాటు పాట చిత్రీకరణలో యాక్షన్ సీక్వెన్స్ లోలో ఎక్కువగా ఎవరు గాయపడ్డారు అన్న ప్రశ్నకు చరణ్ బదులిస్తూ దాని గురించి మాట్లాడటానికి ఇప్పటికీ నా మోకాళ్లు వణుకుతున్నాయని అన్నారు. అయినా చేశామని అన్నారు. అది అందమైన టార్చర్, ఆ కష్టం, ఆవిధానం లుక్ మమ్మల్ని ఇక్కడిదాకా నడిపించాయని అన్నారు. ఇక్కడ అందరి ముందు నిల్చుని మాట్లాడగలుగు తున్నామని అంటే దానికి కారణం అదే ..ధన్యవాదాలు అని అన్నారు.






## మార్చి 31న 'భూతద్ధం భాస్కర్ నారాయణ'



మంచి చిత్రాల్లో నటిస్తూ తనకంటూ మంగుర్తింపు తెచ్చుకున్న యువ హీరో శివ కందుకూరి హీరోగా రాశీసింగ్ హీరోయిన్‌గా పురుషోత్తం రాజ్‌ని దర్శకు డిగా పరిచయం చేస్తున్నారు.. స్నేహల్ జంగాల, శశిధర్ కాశీ, కార్తీక్ ముడుంబై సంయుక్తంగా మిలియన్ డ్రీమ్స్ క్రియేషన్స్, విజయ సరాగ ప్రొడక్షన్స్ బ్యానర్లపై నిర్మించి చిత్రం భూతద్ధం భాస్కర్ నారాయణ.. ఈచిత్రం మార్చి31న విడుదల కానుంది.. ఈ మేరకు పోస్టర్ ద్వారా రిలీజ్ డేట్‌ను ప్రకటించారు. శ్రీచరణ్ పాకాల, విజయ్ బుల్గానిన్ సంగీతం అందించారు. ప్రస్తుతం పోస్ట్‌ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది.

## 'యుగల్' పోస్టర్ విడుదల

శ్రీ లక్ష్మి గణసుబ్రహ్మణ్యస్వామి ప్రొడక్షన్స్ పతాకంపై నూతన నటుడు, మెగా అభిమాని జీఎస్ఎన్ నాయుడు ప్రధానపాత్రలో ప్రమోద్‌కుమార్ కథ,స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో ఆర్.బాలాజీ నిర్మిస్తున్న చిత్రం యుగల్. ఈచిత్రం మొదటి ప్రచార చిత్రాన్ని విడుదల చేశారు. అనంతరం హీరో నాయుడు మాట్లాడారు. మొదట్లో గన్ని అనే టైటిల్ ను అనుకున్నామని, కానీ టైటిల్ వేరే వాళ్ల వద్ద ఉంది. తర్వాత యుగల్ టైటిల్‌ను ఖరారుచేశా మన్నారు.. ఈ చిత్రాన్ని రెండు భాగా లుగా చిత్రీకరిస్తున్నట్టు తెలిపారు. కెమెరా మెన్ ప్రేమ్ జై విన్సస్ట్ కుమార్, ఫిల్మ్‌ఛాంబర్ చీఫ్ సెక్రటరీ అనుపమ్‌రెడ్డి, రాహుల్, కథ, స్క్రీన్‌ప్లే , దర్శకత్వం వహిస్తున్న ప్రమోద్‌కుమార్ మాట్లాడారు.చిత్రాన్ని పవన్ కల్యాణ్‌గారి పుట్టిన రోజు సెప్టెంబర్ 2న విడుదల చేస్తున్నామని అన్నారు.



## 'క్షణం ఒక యుగం' ఫస్ట్‌లుక్ పోస్టర్

శ్రీ రూపా ప్రొడక్షన్ పతాకంపై మనీష్, మధునందన్, లావణ్య , అక్సా ఖాన్, అలివియా ముఖర్జీ హీరో,హీరోయిన్లుగా శివబాబు దర్శకత్వంలో రూప నిర్మించిన చిత్రం క్షణం ఒక యుగం.. అన్ని కార్యక్రమాలుపూర్తిచేసుకుని విడుదలకు సిద్ధమైంది.. ఈసందర్భంగా మూవీ ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను బ్లాక్‌బస్టర్ దర్శకుడు నక్కిన త్రినాధరావు విడుదల చేశారు.. అనంతరం ఆయన మాట్లాడారు.. పోలీసు ఇన్వెస్టిగేషన్ గెటప్‌లో ఉన్న రూప పోస్టర్ బాగుందన్నారు.. నిర్మాత రూప మాట్లాడుతూ, సినిమాచాలా బాగా వచ్చిందన్నారుఅందరూ ఫుల్ సపోర్ట్ చేశారన్నారు.

